بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 26.07.2019 (Telugu)**

## ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరుల సద్గుణముల ఆసక్తికర, విశ్వాసభరిత ప్రస్తావన

### హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 26.07.2019 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ మోర్డన్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేడు కూడ నేను బద్రి అనుచరుల సద్గుణములను ప్రస్తావింతును. మొదటి అనుచరుని పేరు హజ్రత్ ముజాహిర్ బిన్ రాఫి. హజ్రత్ ముజాహిర్ తండ్రి పేరు రాఫి బిన్ అది. వీరు బదర్ యుద్ధము, తర్వాత ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హజ్రత్ ముజాహిర్ హజ్రత్ ఉమర్ ఖిలాఫత్ హయాంలో మృతి చెందిరి. హజ్రత్ ముజాహిర్ అమరులైన సంఘటనను ఇట్లు ప్రస్తావించుతారు. యహ్యా బిన్ సహల్ బిన్ అబూ హసమహ్ ఇట్లనిరి. హజ్రత్ ముజాహిర్ బిన్ రాఫి హార్సీ నా తండ్రి వద్దకు వారి పొలాలలో పని చేయుటకు సీరియా దేశమునకు కొందరు బలమైన కూలీలను తీసుకొని వచ్చిరి. వీరు ఖైబర్‌నకు చేరుకున్నప్పుడు అక్కడి యూదులు ముజాహిర్‌ను హతమార్చాలని ఈ కూలీలను రెచ్చగొట్టడం మొదలు పెట్టిరి. రహస్యముగా వారికి రెండు మూడు కత్తులు కూడ అందించిరి. హజ్రత్ ముజాహిర్ ఖైబర్ నుండి బయటకు రాగానే సబార్ అను ప్రాంతమునకు చేరుకున్నప్పుడు ప్రజలు ముజాహిర్‌పై దాడి చేసిరి. వారి పొట్ట చీల్చి వారిని షహీద్ చేసిరి. అనంతరం వారు తిరిగి ఖైబర్‌నకు చేరుకొనిరి. అందుకు యూదులు వారికి ప్రయాణ ఖర్చులు, అహారము ఇచ్చి రవాణా చేసిరి. కావున వారు తిరిగి సీరియాకు చేరుకొనిరి. హజ్రత్ ఉమర్ ఖత్తాబ్‌నకు ఈ విషయము తెలియగా ఇట్లనిరి. నేను ఖైబర్ వెళ్లుచున్నాను. అక్కడున్న ధన సమాగ్రిని పంచుటకు నిర్ణయించు కున్నాను. దాని హద్దులను కూడ స్పష్టము చేయదలచితిని. భూములను ప్రకటించదలచితిని. అనగా ప్రతీకారము తీర్చుకోదలచితిని. యూదులను అక్కడి నుండి బహిష్కరింతును. ఎందుకనగా మీకు అల్లాహ్ తఆలా నివాసము ప్రసాదించనంత వరకు నేను మీకు నివాసము ఇవ్వలేనని, అల్లాహ్ తఆలా వారిని బహిష్కరించుటకు అనుమతినిచ్చెనని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి గురించి తెలిపిరి. కనుక హజ్రత్ ఉమర్ ఇలాగే చేసిరి. హజ్రత్ ముజాహిర్ హిజ్రి 20వ సం॥లో అమరులైరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ మాలిక్ బిన్ ఖదామా. వీరి తండ్రి పేరు ఖదామా బిన్ అర్ఫజహ్. వీరు అన్సార్ తెగలోని ఔస్ వర్గపు బనూ ఘనమ్ వంశమునకు చెందినవారు. హజ్రత్ మాలిక్ తమ సోదరుడు హజ్రత్ మున్జిర్ బిన్ ఖదామాతో కలిసి బదర్ యుద్ధములో పాల్గొనిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ ఖురైమ్ బిన్ ఫాతిక్. వీరు బనూ అసద్‌కు సంబంధించిన వారు. హజ్రత్ ఖురైమ్ బిన్ ఫాతిక్ తమ సోదరుడు హజ్రత్ సబ్రహ్ బిన్ ఫాతిక్‌తో కలిసి బదర్ యుద్ధములో పాల్గొనిరి. తర్వాత హజ్రత్ ఖురైమ్ తమ కుమారునితో కలిసి కూఫకు వలస పోయి, రిఖ్ఖ నగరములో నివాసమేర్పరచుకొనిరి. వీరిద్దరు అక్కడే హజ్రత్ అమీర్ ముఆవియా హయాంలో మృతి చెందిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ ముఅమ్మర్ బిన్ హారిస్. వీరు ఖురైష్ తెగలోని బనూ జుమ్అ వంశమునకు చెందినవారు. వీరి తండ్రి పేరు హారిస్ బిన్ ముఅమ్మర్ కాగా వీరి తల్లి పేరు ఖతీలా బిన్తె మజ్‌వూన్. ఈమె హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ సోదరి. హజ్రత్ ముఅమ్మర్‌కు ఇద్దరు సోదరులుండిరి. వారి పేర్లు హాతిబ్, హత్తాబ్. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దారె అర్ఖమ్‌నకు మారక ముందే ఈ ముగ్గురు ఇస్లాం స్వీకరించిరి. హజ్రత్ ముఅమ్మర్ మొదట్లో ఇస్లాం స్వీకరించినవారిలో పరిగణింపబడుతారు. హజ్రత్ ఆయిషా బిన్తె ఖదామా ఇట్లు ఉల్లేఖించిరి. మజ్‌వూన్ కుమారులలో హజ్రత్ ఉస్మాన్, హజ్రత్ ఖదామా, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సాయిబ్ బిన్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్, హజ్రత్ ముఅమ్మర్ బిన్ హారిస్ మక్కా నుండి మదీనాకు ప్రస్థానము

చేసినప్పుడు హ[జత్ అబ్దుల్లాహ్ బిన్ సల్మా అజ్లాని గృహములో నివాసముండిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ[జత్ ముఅమ్మర్‌ను హ[జత్ మఆజ్ బిన్ అఫ్రాను పరస్పరం సోదరులుగా చేసిరి. హ[జత్ ముఅమ్మర్ బిన్ హారిస్ బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వీరు హ[జత్ ఉమర్ ఖిలాఫత్ హయాంలో హి[జి 23వ సం॥లో మృతి చెందిరి.

ప్రస్తావించబడనున్న మరో అనురుని పేరు జుహైర్ బిన్ రాఫి. హ[జత్ జుహైర్ అన్సార్ తెగ ఔస్ వంశము బనూ హార్స బిన్ హారిస్‌నకు చెందినవారు. వారి కుమారుని పేరు ఉసైద్. వారు కూడ అనుచరులే. హ[జత్ జుహైర్ రాఫి బిన్ ఖదీజ్ చిన్నాన. వారి సతీమణి పేరు బిన్తె బషర్ కాగా ఆమె బనూ అదీ బిన్ ఘనమ్‌నకు సంబంధించినవారు. హ[జత్ ముజాహిర్ బిన్ రాఫి హ[జత్ జుహైర్‌నకు స్వంత సోదరులు. ఈ ఇద్దరు సోదరులు బదర్ యుద్ధములో పాల్గొను అను[గ్రహము పొందిరి. బైఅతె అఖ్బా ద్వితీయ, బదర్, ఉహద్ యుద్ధములతో పాటు తర్వాత జరిగిన యుద్ధములన్నిటిలో ఆంహ[జత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి హ[జత్ జుహైర్ పాల్గొనిరి.

ప్రస్తావించబడనున్న మరో అనురుని పేరు హ[జత్ అమర్ బిన్ అయాస్. హ[జత్ అమర్ యమన్‌కు చెందినవారు. అన్సార్ తెగ బనూ లౌజాన్ [పతపక్షము. వీరి తం[డి పేరు అయాస్ బిన్ అమర్. హ[జత్ అమర్ బదర్, ఉహద్ యుద్ధములలో ఆంహ[జత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హ[జత్ రబీ బిన్ అయాస్, హ[జత్ వర్ఖ బిన్ అయాస్ సోదరులు హ[జత్ అమర్. ఈ ముగ్గురు సోదరులు బదర్ యుద్ధములో పాల్గొనిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హ[జత్ ముద్లజ్ బిన్ అమర్. హ[జత్ ముద్లజ్ బిన్ అమర్ పేరు ముద్లాజ్ అని కూడ [పస్తావించబడెను. హ[జత్ ముద్లజ్ బదర్ యుద్ధములో తమ ఇద్దరు సోదరులు హ[జత్ సఖఫ్ బిన్ అమర్, హ[జత్ మాలిక్ బిన్ అమర్‌తో కలిసి పాల్గొనిరి. వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి బదర్, ఉహద్, తర్వాత సంభవించిన యుద్ధములన్నిటిలో పాల్గొనిరి. హి[జి 50వ సం॥లో హ[జత్ అమీర్ ముఆవియా [పభుత్వ హయాంలో వీరు మృతి చెందిరి.

ప్రస్తావించబడనున్న మరో అనురుని పేరు హ[జత్ అబ్దుల్లాహ్ బిన్ సుహైల్. వీరి తం[డి పేరు సుహైల్ బిన్ అమర్. తల్లి పేరు ఫాక్త బిన్తె అమర్. వీరి సోదరుని పేరు అబూజందల్. అబ్దుల్లాహ్ బిన్ సుహైల్ ఎబిసీనియా నుండి తిరిగి వచ్చినప్పుడు వారి తం[డి వారిని బంధించి బలవంతంగా వారి మతమును మార్చిరి. వారు అన్యారాధకులతో కలిసి ముస్లిములతో యుద్ధము చేయుటకు బదర్ వైపునకు బయలు దేరిరి. కాని బదర్ [పాంతములో ముస్లిములు అన్యారాధకులు ఎదురెదురుగా వచ్చినప్పుడు అనగా ఇరు సైన్యములు తమ [పత్యర్థి సైన్యమును చూచినప్పుడు హ[జత్ అబ్దుల్లాహ్ బిన్ సుహైల్ ముస్లిములలో చేరిరి. యుద్ధము మొదలు కాక ముందే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొనిరి. కనుక ఒక ముస్లింగా వారు బదర్ యుద్ధములో పాల్గొనిరి. అప్పుడు వారి వయసు 27 సం॥లు. అబ్దుల్లాహ్ బిన్ సుహైల్ బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. మక్కా జయించిన రోజున హ[జత్ అబ్దుల్లాహ్ తన తం[డి కొరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో రక్షణ కోరిరి. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లడిగిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు నా తం[డికి రక్షణ కల్పిస్తారా? అతడు అల్లాహ్ రక్షణ వలన రక్షణలోనే వున్నాడు. సరే కాని అతడు బయటికి రావలెనని సూచించి అనంతరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చుట్టు వున్న అనుచరులతో ఇట్లనిరి. సుహైల్ బిన్ అమర్‌ను చూచిన వ్యక్తి అతణ్ణి ఎగతాళిగా చూడకూడదు. నా జీవిత [పమాణము! నిశ్చయముగా సుహైల్ తెలివిమంతుడు, సత్కార్యుడు, సుహైల్ లాంటి వ్యక్తి ఇస్లాం నుండి దూరముండలేడు. హ[జత్ అబ్దుల్లాహ్ బిన్ సుహైల్ లేచి తమ తం[డి వద్దకు వెళ్లిరి. వారికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో జరిగిన ససంభాషణ గురించి తెలిపిరి. సుహైల్ ఇట్లనిరి. అల్లాహ్ [పమాణముగా! వారు వృద్ధాప్యము, బాల్యములో సత్కార్యులు. ఈ విధంగా హ[జత్ అబ్దుల్లాహ్ తం[డి ఇస్లాం స్వీకరించిరి. ఈ సంఘటన తర్వాత హ[జత్ సుహైల్ ఇట్లనేవారు. అల్లాహ్ తఆలా ఇస్లాంలో నా కుమారుని కొరకు చాలా మేలు కలిగించెను.

హ[జత్ అబ్దుల్లాహ్ యమామా యుద్ధములో కూడ పాల్గొనిరి. ఇదే యుద్ధములో హి[జి 12వ సం॥లో

హ|జత్ అబూబకర్ సిద్దీఖ్ ఖిలాఫత్ హయాంలో అమరులైరి. అప్పుడు వారి వయసు 38 సం॥లుండెను. హ|జత్ అబ్దుల్లాహ్ తండ్రి సుహైల్ కూడ వారి ప్రచారము వల్లనే ఇస్లాం స్వీకరించిరి. హ|జత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తఆలా అన్హు తమ ఖిలాపత్ హయాంలో హజ్ కొరకు మక్కా వెళ్లినప్పుడు వారితో భేటి అగుటకు హ|జత్ సుహైల్ బిన్ అమర్ రాగా హ|జత్ అబూబకర్ వారి కుమారుని గురించి వారిని ఓదార్చిరి. అప్పుడు హ|జత్ సుహైల్ ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలినిపట్లు నాకు తెలిసినది. అమరుడు తమ బంధుమిత్రులలోని 70 మంది కొరకు సిఫారసు చేయును. నా కొడుకు అందరికంటే మొదట నా కొరకు సిఫారసు చేయునని నేను ఆశించుచున్నాను. మరో కథనము ప్రకారము హ|జత్ అబ్దుల్లాహ్ 88 సం॥ల వయసులో బహ్రైన్‌లోని జవాసా ప్రాంతములో అమరులైరి. జవాసా బహ్రైన్‌లోని అబ్దుల్ ఖైస్ కోట ను ఈలా బిన్ హ|జమి హ|జత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తఆలా అన్హు ఖిలాఫత్ కాలంలో హి|జి 12వ సం॥లో జయించిరి. ఇలా రెండు కథనములు గలవు.

ప్రస్తావించబడనున్న మరో అనురుని పేరు హ|జత్ యజీద్ బిన్ హారిస్. వీరు అన్సార్ తెగ ఖ|జజ్ వంశము బనూ అహ్మర్ బిన్ హార్సకు చెందినవారు. హ|జత్ యజీద్ బదర్ యుద్ధములో పాల్గొను అను|గహము పొందిరి. ఇదే యుద్ధములో వారు అమరులైరి.

ప్రస్తావించబడనున్న మరో అనురుని పేరు హ|జత్ ఉమైర్ బిన్ హమామ్. హ|జత్ ఉమైర్ బిన్ హమామ్ అన్సార్ తెగలోని ఖ|జజ్ శాఖ బనూ సల్మా వంశము బనూ హరామ్ బిన్ కాబ్‌నకు చెందినవారు. హ|జత్ ఉమైర్ బిన్ హమామ్‌ను హ|జత్ ఉబైదహ్ బిన్ హారిస్ మత్తలీకి సోదరులుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నియమించిరి. వీరిద్దరు బదర్ యుద్ధములో అమరులైరి. బదర్ యుద్ధము సందర్భమున అన్యారాధకులు సమీపమునకు చేరినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. భూమ్యాకాశములకు సమానంగా యున్న స్వర్గము కొరకు ముందుకు వెళ్లండి. హ|జత్ ఉమైర్ బిన్ హమామ్ ఇట్లు వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! ఆ స్వర్గము భూమ్యాకాశములకు సమానంగా యున్నదా? ఇది మీరు చెప్పుచున్నారా? వారిట్లనిరి. అవును. బదులుగా వాహ్ వాహ్ అని వారనిరి. నువ్వ వాహ్ వాహ్ అని ఎందుకు అంటున్నావని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించిరి. వారిట్లు వేడుకొనిరి. నేను స్వర్గ వాసులలో చేరాలనే కోరికతో అంటున్నాను. నువ్వు దాని వాసులలో ఒకడవని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి. అనంతరం వారు అవిశ్వాసులతో యుద్ధము చేయుచు అమరులైరి. బదర్ యుద్ధము సందర్భమున వారిట్లనేవారు. "దైవభీతి, పరలోకము మరే విషయము సద్దిగా తీసుకపోను. అల్లాహ్ మార్గములో నిలకడగా జిహాద్ చేయుదును. దైవభీతి చాలా గొప్ప విషయమే. అన్నిటికంటే మించిది సన్మార్గమును అవలంభిచుటయే. జన్మించిన వారందరు మరణింతురు." ఇస్లాంలో అన్సార్ తరపున అందరికంటే మొదలు హ|జత్ ఉమైర్ బిన్ హమామ్ అమరులైరి. కాని మొట్టమొదటి అన్సారి అమరుడు హ|జత్ హార్స బిన్ ఖైస్ అని కొందరందురు. రెండు కథనములున్నవి. వీరిద్దరు బదర్ యుద్ధములో అమరులైరి.

ప్రస్తావించబడనున్న మరో అనురుని పేరు హ|జత్ హమీద్ అన్సారి. హ|జత్ జుబైర్ ఇట్లనిరి. మదీనాలోని రాళ్లతో కూడిన పొలములో ఒక చిన్న కాలువతో నీరు పారించే విషయములో నాకు బదర్ యుద్ధములో పాల్గొన్న ఒక అన్సారితో వివాదము ఏర్పడెను. ఆ వివాదము పరిష్కరించుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చెను. వారిద్దరు ఆ కాలువ నుండే నీరు పారించేవారని వారికి తెలుపబడెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జుబైర్‌తో ఇట్లనిరి. జుబైర్ మొదట నీవు పారించుకో తర్వాత తమ పక్కవారికి విడిచిపెట్టుము. కాని ఆ అన్సారి ఈ విషయము వలన అసంతృప్తికి గురై ఇట్లనెను. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! అతడు మీ మేనత్త కుమారుడైనందున మీరీ తీర్పు ఇచ్చుచున్నారా? రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖము ఎర్రబడెను. అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మొదట నేను ఉపకారముగా మాట్లాడితిని. ఇప్పుడు హక్కును ప్రస్తావించుచున్నాను. నువ్వు నీరు పారించుకో, దానిని వరాలు పూర్తిగా నిండేంత వరకు ఆపుకో. ఇలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ|జత్ జుబైర్‌నకు వారి పూర్తి హక్కు ఇప్పించిరి. కాని ఇంతకు ముందు హ|జత్ జుబైర్‌నకు సూచించిన విషయములో అన్సారికి ఎక్కువ మేలు కలిగించిరి. హ|జత్ జుబైర్ ఇట్లనే

వారని ఉర్వ ఉల్లేఖించిరి. فَلَا وَرَبِّكَ لَا يُؤْمِنُوْنَ حَتّٰى يُحَكِّمُوْكَ فِيْمَا شَجَرَ بَيْنَهُمْ ثُمَّ لَا يَجِدُوْا فِيْٓ اَنْفُسِهِمْ حَرَجًا مِّمَّا قَضَيْتَ وَيُسَلِّمُوْا تَسْلِيْمًا అనగా కాదు! నీ ప్రభువు సాక్షిగా! తమలో అభిప్రాయ భేదాలేర్పడిన విషయములందు నిన్ను నిర్ణేతగా, తమ హృదయముల యందు ఏ మాత్రము అనుమానము లేక వారు నీ నిర్ణయమును ఒప్పుకొనరో, పరిపూర్ణముగా విధేయులు కారో అంత వరకు వారు విశ్వసించనే విశ్వసించలేరు. అల్లాహ్ ప్రమాణము! ఈ సంఘటన గురించే ఈ సూక్తి అవతరించినది. హజ్రత్ హమీద్ అన్సారితో హజ్రత్ జుబైర్ వివాదము జరిగెనని అల్ అసాబహ్, అసదుల్ ఘాబ, సహీ బుఖారిలో వ్రాసి యున్నది. ఏది ఏమైనప్పటికి కొన్ని సార్లు షైతాన్ రహస్యముగా దాడి చేయుచుండును. కాని బద్రి అనుచరులను క్షమించినట్లు అల్లాహ్ తఆలా కూడ సాక్ష్యమిచ్చి ప్రకటించెను.

ప్రస్తావించబడనున్న మరో అనురుని పేరు హజ్రత్ అమర్ బిన్ మఆజ్ బిన్ నూమాన్ ఐసరియా. వీరి తండ్రి పేరు మఆజ్ బిన్ నూమాన్ కాగా తల్లి పేరు కబ్బ బిన్తె రాఫి. హజ్రత్ అమర్ బిన్ మఆజ్‌ను హజ్రత్ ఉమైర్ బిన్ అబూవఖ్ఖాస్‌నకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదరులుగా నియమించిరి. హజ్రత్ అమర్ బిన్ మఆజ్ తన సోదరుడు హజ్రత్ సాద్‌తో కలిసి బదర్ యుద్ధములో పాల్గొనిరి. వీరు ఉహద్ యుద్ధములో అమరులైరి. అమరులైనప్పుడు వారి వయసు 32 సం॥లుండెను.

ప్రస్తావించబడనున్న మరో అనురుని పేరు హజ్రత్ మస్‌వూద్ బిన్ రబీఅ బిన్ అమర్. వీరు ఖారహ్ తెగకు చెందినవారు. వీరు బనూ జుహ్‌రా తెగకు ప్రతపక్షముగా యుండిరి. హజ్రత్ మస్‌వూద్ తండ్రి పేరు రబీ లేక రబిఅ లేక ఆమిర్ అని కూడ అందురు. హజ్రత్ మస్‌వూద్ ఒక కుమారుని పేరు అబ్దుల్లాహ్ అని తెలుస్తుంది. హజ్రత్ మస్‌వూద్ వంశమును మదీనాలో ఖారి అంటారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దారె అర్ఖమ్‌నకు మారక ముందే వీరు విశ్వసించిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని హజ్రత్ ఉబైద్ బిన్ తైహాన్‌నకు సోదరులుగా చేసిరి. హజ్రత్ మస్‌వూద్ బిన్ రబీఅ బదర్, ఉహద్, ఖందక్ యుద్ధముతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వీరు హిజ్రి 30వ సం॥లో మృతి చెందిరి. అప్పుడు వారి వయసు 60 సం॥లుండెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఈ అనుచరులందరి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి సత్కార్యములను మనము కూడ కొనసాగించువారమగుదుము గాక! అనంతరం నేను సంక్షిప్తంగా చెప్పదలచినదేమనగా ఇంగ్లాండ్ జల్సా సాలానా ప్రారంభమగుచున్నది. ఇది అన్ని విధాలా విజయవంతము కావాలని దుఆ చేయండి. అల్లాహ్ తఆలా దీనిని పూర్తిగా విజయవంతము చేయుగాక! విధులు నిర్వహించుచున్న వారు శక్తివంచన లేకుండా తమ విధులు నిర్వహించుటకు ప్రయత్నించవలెను. సరియైన రీతిలో విధులు నిర్వహించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించాలని దుఆలు కూడ చేయండి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అతిథులకు గొప్పగా సేవలందించుటకు వారిని అనుగ్రహించుగాక! ఈ సంవత్సరం రవాణా విభాగము పని పెరిగినది. కావున వారు ఎక్కువ పని చేయవలసి వుండును, ఇందుకు ప్లానింగ్ కూడ చేసుకోవలెను. ఎందుకనగా జమాఅత్ నివాసములలో యున్న అతిథులను జల్సా కంటే ముందు, తర్వాత కూడ ఇస్లామాబాద్ తీసుకొచ్చుటకు ఏర్పాట్లు చేయవలసి వుండును. ఇందుకు ప్లానింగ్ చేయాలని నేను అఫ్సర్ జల్సా సాలానాకు సూచించితిని. పని ప్రారంభమైనట్లు నేను ఆశించుచున్నాను. అన్ని పనులను మంచిగా నిర్వహించుటకు అల్లాహ్ తఆలా అందరిని అనుగ్రహించుగాక!

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.....................................................................

.....................................................................

.....................................................................